క్లుప్తంగా

డిజైర్ సొసైటీకి ఆర్థిక సాయం


చెక్కును అందజేస్తున్న కరణంరెడ్డి తదితరులు

గాజువాక: డిజైర్ సొసైటీలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు శ్వాస ఫౌండేషన్ ప్రతినిధులు ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రూ.60వేలకు సంబంధించిన చెక్కును గాజువాక బీజేపీ కో కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు చేతులమీదుగా సొసైటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో శ్వాస ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు డాక్టర్ సృజనాదేవి, పద్మ, భువనేశ్వరి, నాగేశ్వర రావు, డిజైర్ సొసైటీ నిర్వాహకులు లక్ష్మణరావు, రజని తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర విజయవంతం చేయాలి

ఉక్కునగరం: సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని స్టీల్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ కోరారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బస్సు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రాన్ని రక్షించండి – దేశాన్ని కాపాడండి నినాదంతో జరిగే ఈ యాత్ర సెప్టెంబర్ 8న తిరుపతిలో ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి టి. కనకరాజు, రామకృష్ణ, కె.రాజబాబు, త్రినాథ రావు, జి.బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

బాలికల సంపూర్ణ ఆరోగ్యమే 'స్వేచ్ఛ' లక్ష్యం


బాలికలకు న్యాప్‌కిన్లు అందజేస్తున్న దృశ్యం

పెదగంట్యాడ: కౌమార దశలోని బాలికల సంపూర్ణ ఆరోగ్యమే స్వేచ్ఛ పథకం లక్ష్యమని జిల్లా విద్యా శాఖ కార్యాలయ టీఎంఎఫ్ కో–ఆర్డినేటర్లు ఎ.వి. సత్యనారాయణ, జె.వి.వి.శాస్త్రి అన్నారు. మండల విద్యా శాఖాధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 7 నుంచి 12వ తరగతి చదువుతున్న బాలికలకు నాణ్యమైన, బ్రాండెడ్ న్యాప్‌కిన్లను ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. ఒక్కో బాలికకు నెలకు 10 చొప్పున ఏడాదికి 120 న్యాప్‌కిన్లను పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎండా కాలంలో వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని ముందుగానే వాటిని పంపిణీ చేస్తామన్నారు. రుతుక్రమానికి సంబంధించిన అంశాలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలను గురించి మాట్లాడుకుంటే తప్పు అనే ధోరణి మారాలన్నారు. ముందుగా హౌసింగ్ బోర్డు కాలనీలోని స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ

కూర్మన్నపాలెం: స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ఉక్కు ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ఏకతాటిపై నిలిచి ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలి వద్ద చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 915వ రోజుకు చేరుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దీక్ష శిబిరం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ రక్షణ కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రజా సంపదైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకునేందుకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

మది నిండా .. మువ్వన్నెల జెండా


గాజువాక జోనల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి


దేశభక్తిని చాటిన కణితి హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన


టీఎస్ఆర్, టీబీకేలో వేడుకలను ప్రారంభిస్తున్న ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ రామ్మోహనరావు


అక్కిరెడ్డిపాలెం జెడ్పీ స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన


66వ వార్డులో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ ఇమ్రాన్ తదితరులు


70వ వార్డులో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న కార్పొరేటర్ చందు


దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న సీఐ శ్రీనివాసరావు


షీలానగర్‌లో అనాథాశ్రమం పిల్లలకు స్కూల్ బ్యాగులను అందజేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి


ఆటోనగర్ ఐలాలో..


త్రివర్ణ శోభిత: మువ్వన్నెల దుస్తులతో ..చిరునగవుతో..


దేశం మనదే.. తేజం మనదే.. జెండాతో బాల సైనికుడు


72వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి


అగనంపూడి ఏరియా ఆస్పత్రిలో జెండా ఎగరవేస్తున్న కార్పొరేటర్ వరలక్ష్మి, సూపరింటెండెంట్ డాక్టర్ భారతి


దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో పతాకావిష్కరణ


మాట్లాడుతున్న భెల్ ఇన్‌చార్జి జీఎం జితేందర్


మింది హైస్కూల్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ అనూష


గాజువాకలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


స్టీల్ ఇంటక్ కార్యాలయంలో..

గాజువాక: స్వాతంత్ర్య దినోత్సవ వేళ గాజువాక పారిశ్రామిక ప్రాంతం త్రివర్ణశోభితమైంది. గాజువాకలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలతో పాటు పలు ప్రాంతాల్లో మువ్వన్నెల పతాకాలు రెపరెపలాడాయి. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. భారతమాతకు జేజేలు పలికారు.

- జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయం, గాజువాక తహసీల్దార్ కార్యాలయాల్లో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జోనల్ కార్యాలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, కార్పొరేటర్లు ఎ.జె.స్టాలిన్, రాజాన రామారావు, మహ్మద్ ఇమ్రాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు ధర్మాల శ్రీను, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.
- 66వ వార్డులోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంవద్ద స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు.
- గాజువాక జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయిని విజయ ప్రశాంతి పాల్గొన్నారు.
- 70వ వార్డులోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ ఉరుకూటి చందు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.
- శ్రీనగర్‌లోని టీఎస్సార్‌టీబీకే కళాశాలలో కళాశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఏపీ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కె.రామ్మోహనరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యా సంస్థల చైర్మన్ టి.బలరామకృష్ణ, కరస్పాండెంట్ టి.ఉమా మహేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు.
- 72వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. వార్డు ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
- స్థానిక బీజేపీ నాయకులు పాతగాజువాక జంక్షన్ నుంచి చినగంట్యాడ జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.
- టెక్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో లెఫ్టినెంట్ కమాండర్ సుదీప్, వీణ పాల్గొని, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.
- మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు ఎల్‌వీ నగర్‌లోని స్వామి వివేకానంద జంక్షన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంస్థ సభ్యులు శాంతి ర్యాలీ నిర్వహించారు.

భెల్‌లో..

అక్కిరెడ్డిపాలెం: భెల్ విశాఖపట్నం యూనిట్‌లో నిర్వహించిన వేడుకల్లో యూనిట్ హెడ్, జనరల్ మేనేజర్ ఎస్.జితేందర్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించారు. సీనియర్ ఉద్యోగి జి.టి.పి.ప్రకాష్‌తో కలిసి జెండా ఎగరవేశారు. టౌన్‌షిప్‌లోని మైదానంలో సంసిద్ధ స్కూల్ విద్యార్థులు, సంస్థ సెక్యూరిటీ విభాగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

- ఆటోనగర్ వాసీవాలో అసోసియేషన్ అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్, ఐలాలో ఇన్‌చార్జి చైర్మన్ కొల్లి ఈశ్వరరావు జెండా ఆవిష్కరించారు. ఐలా డీజెడ్‌ఎం కె.సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చీకటి సత్యనారాయణ, లఘు ఉద్యోగ భారతి జిల్లా అధ్యక్షుడు అట్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.
- 68వ వార్డు మింది, అక్కిరెడ్డిపాలెం జెడ్పీ హైస్కూళ్లలో కార్పొరేటర్ గుడివాడ అనూష జెండా ఆవిష్కరించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. హెచ్‌ఎంలు పి.వి.ఎస్.ఎస్.ఆంజనేయ, ఎం.ఎల్.ఎస్.కాంతం, వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్ పాల్గొన్నారు.
- 69వ వార్డు షీలానగర్‌లో బ్రైట్ లైఫ్ హోమ్ కేర్ అనాథాశ్రమంలో చిన్నారులకు ఎమ్మెల్యే నాగిరెడ్డి స్కూల్ బ్యాగులు అందించారు. నాతయ్యపాలెం, కాపుతుంగ్లాం, చుక్కవానిపాలెం, హరిజనజగ్గయ్యపాలెం ప్రాథమిక పాఠశాలల్లో కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.
- అక్కిరెడ్డిపాలెంలోని పంచవటిలో జరిగిన కార్యక్రమంలో పోవా ప్రతినిధులు పాల్గొన్నారు. షీలానగర్ ఎస్టీబీఎల్, విశాఖ డెయిరీ, మింది విద్యుత్ సబ్‌స్టేషన్, డెయిరీ స్కూల్, అగ్నికుల క్షత్రీయ సంక్షేమ సంఘాలలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు.
- అక్కిరెడ్డిపాలెం జెడ్పీ హైస్కూల్‌లో ఇద్దరు చిన్నారులు అందరి దృష్టినీ ఆకర్షించారు. జాతీయ జెండాతో బాబు, త్రివర్ణ దుస్తులతో పాప చూడముచ్చటగా కనిపించారు.

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఈడీ (వర్క్స్) బిల్డింగ్ ముందు జరిగిన కార్యక్రమంలో సీజీఎం (వర్క్స్) బి.కె. మొహంతి జెండా ఎగురవేశారు. సీజీఎంలు ఎన్.వి.స్వామి, యు. శ్రీధర్, మిశ్రా పాల్గొన్నారు.

- స్టీల్ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో యూనియన్ నాయకుడు మంత్రి రాజశేఖర్ జెండా ఎగరవేశారు. నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.
- ఉక్కు అధికారుల సంఘం (సీ) కార్యాలయంలో జరిగిన వేడుకల్లో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ ఎస్.సి. పాండే జెండా ఎగురవేశారు.
- స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో సెక్టార్–1లో జరిగిన కార్యక్రమంలో నాయకులు జెండా ఎగరవేశారు. వై. మస్తానప్ప, ఎస్. శ్రీనివాసరెడ్డి, పుల్లారావు, చంద్రశేఖర్ తదతరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ రమాదేవి పాల్గొన్నారు.

- 76వ వార్డు గాంధీపార్కులో నడుపూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.
- 74వ వార్డు సిద్దేశ్వరం, దల్లివానిపాలెం, దయాల్‌నగర్‌లో కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.75వ వార్డులో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి జెండా ఎగరవేశారు. నడుపూరు జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. విద్యార్థులు విన్యాసాలతో అదరహో అనిపించారు.
- 65వ వార్డులో అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘంలో అంగ అప్పలరాజు, 76వ వార్డులోని ఎంపీపీ పాఠశాలలో వార్డు అధ్యక్షుడు దొడ్డి రమణ జెండా ఆవిష్కరించారు. బాపూజీ కాలనీ, భానోజీతోట తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు జెండా ఎగరవేశారు.
- పెదగంట్యాడ జంక్షన్‌లో గొందేశి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి, మార్టుపూడి పరదేశి, ధర్మాల శ్రీను పాల్గొన్నారు.
- 77వ వార్డు ఇస్లాంపేట హైస్కూల్లో కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి జెండా ఎగరవేశారు. హెచ్‌ఎం ప్రమీల,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బెన్ను స్వామి పాల్గొన్నారు. యారాడ హైస్కూల్లో హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో..

అగనంపూడి: దువ్వాడ వీఎస్ఈజెడ్ పరిపాలనా భవనం వద్ద జోనల్ జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోషిణి అపరంజి కొరాటి పతాకావిష్కరణ చేశారు. ఆమె మాట్లాడుతూ 202223లో ఒక లక్షా 80వేల 794 కోట్ల మేరకు ఎగుమతులు సాగించి విదేశీ మారకద్రవ్యాన్ని రాబట్టామన్నారు. ఐఆర్‌ఎస్ అధికారి వరప్రసాద్ వర్మ, వివిధ యూనిట్ల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

- అగనంపూడి ఏరియా ఆస్పత్రి, లేమర్తి జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన వేడుకల్లో 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, డాక్టర్ కృష్ణమూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు. దిబ్బపాలెం (దానబోయినపాలెం) పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీ చైర్మన్ గొంతిన నాయుడు, ఎల్.వి.రమణ, యలమంచిలి అప్పారావు పాల్గొన్నారు. కొండయ్యవలస వార్డు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, ప్రసాద్ పాల్గొన్నారు.
- మహాత్మాగాంధీ సేవా సంఘం అగనంపూడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానందశర్మ పతాకావిష్కరణ చేశారు. సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు పాల్గొన్నారు. దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ ఫార్మాసిటీ, మహిళా ఇంజినీరింగ్ కళాశాలల్లో నిర్వ హించిన కార్యక్రమంలో విజ్ఞాన్ సీఈవో శ్రీకాంత్, రెక్టార్ మధుసూదనరావు పతాకావిష్కరణ చేశారు.
- 79వ వార్డు అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పతాకావిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ వి.సుశీల్‌కుమార్ పాల్గొన్నారు. కర్రి దశేంద్ర కళాశాల టాపర్ సాయి హర్షిణికి నగదు పారితోషికం అందించారు.
- లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ రేవతి, దువ్వాడ రైల్వేస్టేషన్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫామ్‌పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ సీఐ రాము జెండా ఎగరవేశారు.
- లయన్స్‌క్లబ్ అగనంపూడి ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి ఆస్పత్రి ఆవరణ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎం.జగదీష్, డాక్టర్ రామారావు, యార్లగడ్డ నాగ ప్రసాద్ పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: కణితి జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.


పతాకావిష్కరణ చేస్తున్న బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ


దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల ప్రదర్శన

- దువ్వాడ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పతాకావిష్కరణ చేశారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
- 87వ వార్డు కణితి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో దేవన్‌రెడ్డి జెండా ఎగరవేసి, గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద్, ప్రగడ శ్రీనివాస్, ముద్దపు దామోదర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.


87వ వార్డులో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దేవన్‌రెడ్డి


నడుపూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల విన్యాసాలు


జెండాకు సెల్యూట్ చేస్తున్న కార్పొరేటర్ వంశీరెడ్డి


జెండా ఎగరవేస్తున్న కార్పొరేటర్ నరసింహపాత్రుడు


పెదగంట్యాడ తహసీల్దార్ కార్యాలయంలో..

ఉత్తమ సేవలకు పురస్కారం


మంత్రి విడదల రజని నుంచి ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న స్టీల్‌ప్లాంట్ క్రైం ఎస్ఐ శ్రీనివాసరావు, సీహెచ్‌వో నాగ అప్పారావు


కేజీహెచ్ సూపరింటెండెంట్ శివానంద నుంచి బెస్ట్ నర్సింగ్ అవార్డు స్వీకరిస్తున్న అంజలి

గాజువాక: గాజువాకలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ సేవల పురస్కారాలు లభించాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వీటిని అందుకున్నారు. గాజువాక పీహెచ్‌సీ సీహెచ్‌వో నాగ అప్పారావు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని, కలెక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. గాజువాక జోనల్ సహాయ ప్రజారోగ్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ రామారావు జీవీఎంసీ కమిషనర్, మేయర్ చేతులమీదుగా పురస్కారాలను స్వీకరించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ శివానంద నుంచి అంజలి బెస్ట్ నర్సింగ్ అవార్డును స్వీకరించారు. గాజువాక జోన్‌లో ఉత్తమ సేవలను అందించిన పలువురు ఉద్యోగులకు జోనల్ స్థాయిలో అవార్డులను ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రదానం చేశారు.


జీవీఎంసీ మేయర్, కమిషనర్ల నుంచి అవార్డులు స్వీకరిస్తున్న ఏఎంహెచ్‌వో డాక్టర్ కిరణ్ కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ రామారావు

ఏఈ శివ దుర్గాప్రసాద్‌కు..

పెదగంట్యాడ: ఉత్తమ సేవలు అందించిన ఏపీఈపీడీసీఎల్ ఏఈ డి.శివ దుర్గాప్రసాద్‌కు పురస్కారం లభించింది. ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్స్ ఎస్ఈ మహేంద్రనాథ్ ఆయనకు అవార్డు అందజేశారు.

స్టీల్‌ప్లాంట్ క్రైం ఎస్ఐ శ్రీనివాసరావుకు..

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్ క్రైం ఎస్ఐ ఎల్. శ్రీనివాసరావుకు మెరిట్ అవార్డు లభించింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని, నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ సమక్షంలో కలెక్టర్ మల్లికార్జునరావు చేతుల మీదుగా శ్రీనివాసరావు అవార్డును అందుకున్నారు.


ఉత్తమ సేవలకు జోనల్ స్థాయి అవార్డులను అందుకున్న గాజువాక జీవీఎంసీ ఉద్యోగులు


గాజువాక జోన్ ఉద్యోగికి పురస్కారం అందజేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి


ఎస్ఈ మహేంద్రనాథ్ నుంచి అవార్డు అందుకుంటున్న ఏఈ శివ దుర్గాప్రసాద్

కమనీయం.. అప్పన్న కల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్య కల్యాణం ఘనంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. అర్చకులు కె.కె.రంఘనాథ్ తదితరులు విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణ ధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.